
# జనసేన ఎమ్మెల్సీను కలిసిన తుమ్మలపల్లి



జగ్గంపేట, పెన్ పవర్, జూలై 12 : శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన జనసేన రాష్ట్ర కార్యదర్శి పిడుగు హరి ప్రసాద్ ను శుక్రవారం జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ హరిప్రసాద్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలపై ఇన్చార్జి రమేష్ ఎమ్మెల్సీ హరిప్రసాద్ తో చర్చించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# రూ.1195 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక ఆమోదం



### బ్యాంకర్లు రుణాలు మంజూరుకు ముందుకు రావాలి
### అన్ని బ్యాంకులు గోల్డ్ లోన్స్ మంజూరు చేయాల్సిందే
### జిల్లా కలెక్టర్, చైర్మన్ డిసిసి ఎఎస్.దినేష్ కుమార్

**గంగవరం/ పాడేరు,పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్,జూలై,12:** రూ.1195 కోట్లతో జిల్లా వార్షిక రుణ ప్రణాళికను ఆమోదించారు.శుక్రవారం సాయంత్రం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులు బ్యాంకర్లతో జరిగిన జిల్లా కన్సల్టేటివ్ కమిటీ మరియు జిలా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లా రుణ ప్రణాళీకను ఆమోదించడం జరిగింది.ప్రాధాన్యతా రంగాలకు రూ. 861 కోట్లు, ప్రాదాన్యేతర రంగాలకు రూ. 334 కోట్ల రుణాలు మంజూరుకు కమిటీ అ0గీకరించింది.అందులో భాగంగా వ్యవసాయ పంట రుణాలకు రూ.441 కోట్లు,టర్మ్ రుణాలకు రూ.209 కోట్లు, ఎంఎస్ఎంఇ రుణాలకు రూ. 132 కోట్లు,ఇతర రంగాలకు రూ.413 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా గత ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన వివిధ రుణాల వివరాలను సమీక్షించిన కలెక్టర్ మాట్లాడుతూ,వ్యవసాయ అనుబంధ రుణాలను మరింత పెంచాలని సూచించారు. రుణాలు నవీకరణ కాకుండా కొత్తవారికి కూడా రుణాలు ఇవ్వాలని,మ్యుటేషన్ చేసుకున్నవారికి రుణాలు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా చిన్న పరిశ్రమలకు,ఎస్ హెచ్ జి లకు రుణాలు విరివిగా ఇవ్వాలని కోరారు.మారుమూల గ్రామలాలో సభ్యులకు కూడా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేయడానికి వ్యవసాయ, ఉద్యాన శాఖలు కృషి చేయాలని,వారికి అవసరమైన శిక్షణలు డిఆర్ డి ఎ అధికారులు అందించాలని, తద్వారా వారికి గ్రూపు రుణాలు అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు.

-4 లో

# నిబంధనలకు విరుద్ధంగా నిత్యం అక్రమ కలప రవాణా

### చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు



**వై రామవరం, పెన్ పవర్, జూలై 12** :మండలంలో వివిధ ప్రాంతాల నుండి నిత్యం జామాయిల్ ( యూకలి ప్ట స్ ) నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా అవుతున్న సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

రైతుల పట్టా భూములలో పెంచిన జామాయిల్ తోటలను నిబంధనలకు విరుద్ధంగా నరికి, మైదాన ప్రాంతాలకు ఏదేచ్ఛగా తరలిస్తున్నారని అంటున్నారు. జామాయిల్ నరుకుటకు వీఆర్వో పర్మిషన్ ఉంటే సరిపోతుందని అంటున్నారు. రవాణా పర్మిషన్ అటవీ శాఖ అధికారులు ఇవ్వవలసి ఉంటుందన్నారు. ఏ విధమైన పర్మిషన్లు లేకపోయినా నిత్యం యదేచ్ఛగా పట్ట పగలు రవాణా అవుతుందని అంటున్నారు. కలపరవాణా, అమ్మకాలు జరిగేటప్పుడు సంబంధితరైతు ఉండాలనే నిబంధనలు ఉన్నాయని అంటున్నారు. ఈ నిబంధనలన్నీ అటవీ శాఖ, రెవెన్యూ అధికారులకు తెలిసిన చోద్యం చూడడం విచిత్రంగా ఉందని అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనల ప్రకారం కలప రవాణా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు.

# పెనుమదం సమస్యలపై మంత్రికి వినతి



**పోడూరు, పెన్ పవర్, జులై 12:**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును పెనుమదం గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తానేటి బాబురావు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య నెలకొందన్నారు. గ్రామం నుంచి రావుపాడు, వద్దిపర్రు, మట్టపర్రు గ్రామాలతో పాటు యలమంచిలి మండలం సుమారు పది గ్రామాలకు అందించే సిపి డబ్ల్యూ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగునీరు రావడం లేదన్నారు. పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది కొరత ఉందన్నారు. వీటితో పాటు పలు సమస్యలను వినతిపత్రం ద్వారా ఆయన దృష్టికి

-4 లో

# జిల్లాలోని, ఆర్డీవోలు, తాసిల్దార్లతో కలెక్టర్ సమావేశం






**అమలాపురం ,పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్,జూలై 12.** : భూ పరిపాలన వ్యవహారాల నిర్వహ ణతో పాటుగా పౌర సేవలు సకాలంలో అందించి సుపరిపాలన దిశగా ముంద డుగు వేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మ హేష్ కుమార్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశపు హాలు నందు జిల్లా వ్యాప్తంగా ఆర్డీవోలు తాసిల్దారులతో సమావేశం నిర్వహించి భూ పరిపాలన, పౌర సేవలు ,పెండింగ్ సమస్యల అంశా లపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ పరిపాలన వ్యవహారాలు పర్య వేక్షించే ముఖ్యమైన వ్యవస్థ రెవెన్యూ అన్నారు భూమి దానిపై వసూలు చేయవ లసిన పన్నులు ద్వారా సంక్ర మించే ఆదాయాన్ని సక్రమంగా పర్యవేక్షిం చాలన్నారు. తహసీల్దార్ అజమాయిషీలో సంబంధిత ప్రాంతాల భూరికార్డులు నిర్వ హించడంతోపాటుగా భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. భూ హక్కు వివరాలు డిజిటల్ రూపం లోకి మార్చబడి అంతర్జాల ద్వారా అందుబాటులో ఉంచాలన్నారు..చుక్కల భూములు ఈనా%శీ% భూములు, భూమి రికార్డులు, జమాబందీ, పాస్ పుస్తకాలు ధ్రువప త్రాలు, పాస్ పుస్తకాలు, కుల, నివాస, ఆదాయ ధ్రువపత్రాలు వంటి రెవెన్యూ లోని కీలక సేవలన్నీ ఆన్లైన్లోనే అందజే యాలని సూచించారు.భూముల రిజిస్ట్రేషన్లలో రిజిస్ట్రేషన్ శాఖకు, తహసి ల్దార్లకు భూములు అన్యా క్రాంతం కాకుం డా భూముల క్రయవిక్రయాలకు సంబం ధించి పూర్తి సమన్వయం ఉండాలన్నారు. రీ సర్వే సంబంధించి మూడు దశల్లో చేపట్టిన సర్వే ప్రక్రియపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. లంక భూములు ఐదు సంవత్సరాలకు లీజ్ కు ఇచ్చిన అంశాలపై ఆరా తీశారు. జాతీయ రహదారి 216, కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ భూసేకరణ ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై మరింత ఫోకస్ పెట్టాలని ఆయన ఆదేశించారు. ఆక్వా కల్చర్ చేపల చెరువు విస్తీర్ణం ఏ మేరకు

-4 లో

# అక్రమమార్గాలకు తరలిపోకుండా బియ్యంపై నిఘా




### కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

**కాకినాడ.పెన్ పవర్ జులై 12 :** పేదల ఆహార భద్రతకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం రిసైక్లింగ్ ద్వారా అక్రమ మార్గాలకు తరలిపోకుండా నిరోధించేందుకు పటిష్టమైన నిఘా, తనిఖీలను నిరంతరం కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలియజేశారు.

శుక్రవారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద-పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రజా పంపిణీకి నిర్దేశించిన బియ్యం రిసైక్లింగ్, ఎగుమతులపై గత 15 రోజులుగా జిల్లాలో నిర్వహిస్తున్న రైస్ మిల్లులు, గొడౌన్లపై జరిపిన దాడులు, నిల్వల జప్తు, అక్రమ కార్యకలాపాల నిరోధానికి చేపడుతున్న కార్యాచరణ, వ్యవస్థల పై వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎస్ బియ్యం రిసైక్లింగ్ గురించి అందిన సమాచారాల ఆధారంగా గడచిన 15 రోజులుగా జిల్లా వ్యాప్తంగా 119 రైస్ మిల్లులు, 76 పెద్ద గొడౌన్లను జాయింట్ కలెక్టర్, పౌరసరఫరాల అధికారుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి మిల్లుకు సంబంధించిన బియ్యం నిల్వలు, సియంఆర్ డేటాలను తనిఖీ చేసి అనుమానిత అక్రమ నిల్వల శాంపిళ్లను సేకరించి లాబొరేటరీ పరీక్షలకు పంపామని తెలిపారు. మొత్తం 215 కోట్ల రూపాయల విలువైన 51,427 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసామని, ఇందులో 12,184 మెట్రిక్ టన్నుల బియ్యం లాబ్ పరీక్షలలో రిసైకిల్డ్ బియ్యంగా నిర్ధారణ అయిందని, మరో 11 వేల టన్నుల బియ్యం నిల్వలకు సంబంధించి

-4 లో

# తల్లి కి వందనం గురించి మాట్లాడే అర్హత వైయస్సార్ సీపీ నాయకులకు లేదు - మంత్రి రామానాయుడు



- 30 రోజుల్లోనే హామీలు నెరవేరుస్తున్నాం
- విద్యార్థులకు కిట్లు అందజేత

**పోడూరు, పెన్ పవర్, జులై 12:** తల్లికి వందనం గురించి మాట్లాడే అర్హత వైయస్సార్ సిపి నాయకులకు లేదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం యలమంచిలి శ్రీ తాళ్లూరి నారాయణస్వామి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్సు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ విద్యాశాఖలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. యువతకు గొప్ప వరమని పేర్కొన్నారు. అబద్ధాలు, అసత్యాలకు బ్రాండ్ అంబాసిడార్ వైయస్సార్ సిపి పార్టీ అని అన్నారు. మొన్న విశాఖ ఉక్కు ప్రైవేటు పరమవుతుందన్నారు. నిన్న ఉచిత ఇసుక అమలు కాదన్నారని, ఇవి అబద్ధమని తేలిపోయాయని అన్నారు. నేడు తల్లికి వందనం లేదు అంటూ మరొక అబద్ధం,అసత్య ప్రచారాలు, విష ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, అందుకే ఎన్డీఏ కు పట్టం కట్టారన్నారు. 30 రోజుల పాలనలో అన్న మాట ప్రకారం ఒకేసారి పెన్షన్ సొమ్ము పెంపు, మూడు నెలలు ఏరియల్స్ తో జూలై ఒకటవ తేదీన ప్రతి గడపకు అందించామన్నారు. డీఎస్సీ, ఉచిత ఇసుక, ల్యాండు టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్లు హామీలను నెరవేర్చామని అన్నారు. జగన్ 2019 ఎన్నికల మేనిఫెస్టోలో అమ్మ ఒడి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన 2020 జనవరి వరకు అమలు చెయ్యని మీరు తల్లికి వందనం పై మాట్లాడే అర్హత లేదన్నారు.చదువుకునే అందరి పిల్లలకు అమ్మ ఒడి ఇస్తానని చెప్పి మోసం చేసిన జగన్ మాదిరిగా కాకుండా అందరికీ తల్లికి వందనం ఇస్తామని అన్నారు. 15 వేలు అమ్మ ఒడిని 14వేలు, 13 వేలుకి కోతతో పాటు ఒక ఏడాది పూర్తిగా ఎగ్గొట్టిన వైసీపీకి మాట్లాడే అర్హత లేదన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం విద్యాశాఖలో అనాలోచిత చర్యలు వలన సుమారు 6 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు తరలిపోయారని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పనిచేసిన హయాంలో ఏడు డీఎస్సీ లు నిర్వహించి 1 లక్షా 80 వేలు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తొలి సంతకం 16,500 వేలు ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేశామని మంత్రి అన్నారు. నాడు నేడు పథకం పేరుతో పాఠశాలలకు తాత్కాలిక రంగులు వేసి, హంగులు చేసి నిధులు దోపిడీ చేశారని మంత్రి ఆరోపించారు.జగన్ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 15 వ తేదీ నుండి 183 అన్నా క్యాంటీలను ప్రారంభోత్సవం చేసి, కేవలం 15 రూపాయలకే ప్రతి పేదవాడికి మూడు పూటలు భోజనం అందిస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులూ, ఉపాధ్యాయులు, తెలుగుదేశం, బిజెపి,జనసేన నాయకులు, విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే అమరనాథరెడ్డి





**పలమనేరు జూలై 12,(పెన్ పవర్):** విద్యకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపంజాణి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ ప్లస్ జూనియర్ కళాశాలను ప్రారంబించారు.ఈ సందర్భంగా పాఠశాల ఏర్పాటుకు సహకరించిన ప్రజా ప్రతినిధులు దాతలను ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని ఆ దిశగా ప్రతి ఉపాధ్యాయులు కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడులలో విద్యాబోధన చేపట్టాలని కోరారు.ఇక ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు ఆ ప్రాంతానికి చెందిన ఎన్నారైలు మరియు స్థానికంగా ఉన్న పరిశ్రమలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఆయన ప్రతిభా పురస్కారాలను అందించారు. అదేవిధంగా విద్యార్థులకు స్కూల్ కిట్స్ ను పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ పురుషోత్తం, ఎంఈవో లు గోపాల్ రెడ్డి,తులసిరామ్, హెచ్ఎం కేశవ పిళ్ళే, ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటిసి సుష్మకీర్తి, సర్పంచ్ అఖిల, మరియు మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసి చెంగారెడ్డి,సీనియర్ టీడీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీరాములు,కృష్ణారెడ్డి, రవిజెట్టి,నాగరాజు, బాబాజాన్ తదితరులు ఉన్నారు.

# జిల్లాలోని, ఆర్డీవోలు, తాసిల్దార్లతో కలెక్టర్ సమావేశం

- 3 పేజి తరువాయి

ఉందో తాసిల్దార్లను అడిగి తెలుసుకు న్నారు. వెబ్ ల్యాండ్ నిర్వహణ రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ, నీటి తీరువ వసూళ్ల, గూర్చి సమీక్షించారు. రీ సర్వే అనంతరం భూములు ఆక్రమణకు గురికాబడ్డాయని ఫిర్యాదులు అందుతు న్నాయన్నారు. పౌరులకు అవసరమైన ధృవపత్రాలను సకాలంలో నిబంధనలకు అనుగుణంగా అందించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ డిఆర్ ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు ఎస్ సుధా సాగర్ జి కేశవర్ధన్ రెడ్డి, జె వి వి సత్యనా రాయణ తాసిల్దార్లు తదితరులు పాల్గొ న్నారు.

# రూ.1195 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక ఆమోదం



- 3 పేజి తరువాయి

జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకు శాఖలలో గోల్డ్ రుణాలు తప్పనిసరిగా ఇవ్వాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేసారు.మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు రుణాల మంజూరుకోసం అనేక మంది దరఖాస్తులు పెడుతున్నారని అటువంటివారు వారి యొక్క వేబ్ ల్యాండ్అడంగల్ ప్రతి, ఇతర డాక్యుమెంట్లు జతజేసి, దరఖాస్తు చేసుకుంటే వారికి అవసరమైన విద్యా రుణాలు, వ్యవసాయ రుణాలు, వ్యక్తిగత రుణాలు, గోల్డ్ లోన్లు,ఇతర లోన్లు ఎల్ డి ఎం ద్వారా సంబంధిత బ్యాంకుల నుండి మంజూరు చేయించడానికి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ భావన వశిస్ట్, ఐటిడి పిఒ వి. అభిషేక్, ఎల్డిఎమ్ మాతు రెడ్డి, యు బి ఐ ఆర్ఓ హరిప్రసాద్, వివిధ బ్యాంకర్లు, వ్యవసాయ, ఉదాన, మత్స్య, పరిశ్రమల శాఖల అధికారులు పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో రంపచోడవరం, చింతూరు ఐటిడిఎల పిఒ లు సూరజ్ గానోరే, వి. చైతన్య, ఆర్ బి ఐ ఎల్డిఓ పూర్ణిమ, నాబార్డ్ డిడిఎం చక్రధర రావు, తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎన్ (4.0) పరిపాలన అదుర్స్. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

- బీపీసీఎల్ రిఫైనరీ సంస్థ అరవై వేల కోట్ల పెట్టుబడి.
- రాష్ట్రంలో విన్ ఫాస్ట్ ఆటోమెబైల్ సంస్థ సైతం పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి.
- జగన్ రెడ్డి తన పరిపాలనలో దివాలా దీసిన
- రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు అవిశ్రాంతంగా శ్రమిస్తున్న చంద్రన్న.



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి. జూలై 12:** "రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ అవినీతి, అరాచకం మూలంగా పారిశ్రామికవేత్తలు పారిపోయారు. కొత్త పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయ్యాయి. ఒకవైపు కక్షసాధింపు చర్యలు, మరోవైపు ముడుపుల కోసం బెదిరింపులు. దీంతో రాష్ట్రానికి కొత్తగా పారిశ్రామికవేత్తలు రావాలంటే వణికిపోయారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో నాలుగోవసారి ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడు ఒక్కక్షణం కూడా విశ్రమించకుండా అవిశ్రాంతంగా పనిచేస్తూ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడుతున్నారు." అని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నెల రోజుల్లోనే అద్భుతమైన ఫలితాలు కనబరుస్తూ ముందుకు దూసుకుపోతున్నారని అన్నారు. నెలరోజుల పాలన పూర్తిచేసుకున్న చంద్రన్న ప్రభుత్వం... మొదటి నెలలోనే పలు కీలక నిర్ణయాలు, సంక్షేమ పథకాల అమలుతో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారని అన్నారు. బాధ్యతలు చేపట్టిన తొలిరోజే అయిదు కీలక ఫైళ్లపై సంతకాలతో ప్రజలకు ఎనలేనిమేలు చేశారని తెలిపారు. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, రూ.3 వేల నుంచి పెన్షన్లు రూ.4 వేలకు పెంపుతో పాటు గత ఏప్రిల్, మే, జూన్ నెలల బకాయిలు కలిపి మొత్తం రూ.7 వేలు పెన్షన్ అందజేత, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, సిల్క్ గణన కార్యక్రమం అమలుకు చర్యలు ప్రారంభించారని అన్నారు. ఇసుక విధానాన్ని తిరిగి పునరుద్ధరించడంతో ప్రస్తుతం రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణం నెలకొందని, ప్రభుత్వ చర్యలతో నిర్మాణ రంగానికి ఊతమిచ్చినట్లైందన్నారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన హామీ మేరకు వచ్చే ఐదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాలు కల్పన కోసం ఇప్పటికే చంద్రబాబు పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశాలు నిర్వహిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షిస్తున్నారని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించేలా చర్యలు ప్రారంభించడంతో బీపీసీఎల్ రిఫైనరీ సంస్థ ఏపీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైందని, విన్ ఫాస్ట్ ఆటోమెబైల్ సంస్థ సైతం పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందన్నారు. మరోవైపు వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసంపై 7 ముఖ్యమైన శాఖల శ్వేతపత్రాలు విడుదలకు చర్యలు ప్రారంభించారు. ఇప్పటికే పోలవరం, అమరావతి, విద్యుత్ రంగాలపై శ్వేతపత్రాలు విడుదల చేయగా మిగిలిన శాఖలపై మరింత లోతైన దర్యాప్తు చేపడుతూ జగన్ ప్రభుత్వ ఆకృత్యాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. నెలరోజుల పరిపాలన పూర్తి చేసుకున్న చంద్రబాబు... నూటికి నూరు మార్కులు సాధించారని, అధికారమంటే పదవి కాదు... బాధ్యత అని చాటి చెబుతూ ఎటువంటి హంగామా, హడావిడి లేకుండా సింపుల్ గవర్నమెంట్... ఎఫెక్టివ్ గవర్నెన్స్ తో సీబీఎన్ 4.0తో మరింత దూకుడు పెంచి రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తుండటంతో బాబు పరిపాలన అదిరిందంటూ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బొజ్జల వెల్లడించారు.

# పెనుమదం సమస్యలపై మంత్రికి వినతి

- 3 పేజి తరువాయి

తీసుకెళ్లామన్నారు. సమస్యలు ప్రాధాన్యతను బట్టి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పెనుమదం ఎంపిటీసీ సభ్యుడు మానేపల్లి శ్రీధర్, తెదేపా గ్రామ అధ్యక్షుడు కడలి ఆంజనేయులు, పాలకొల్లు నియోజవర్గ సమన్వయ కమిటీ సభ్యులు దేవరపు దొరబాబు, వార్డు సభ్యులు తన్నేటి నాగరాజు ఉన్నారు.

# అక్రమమార్గాలకు తరలిపోకుండా బియ్యంపై నిఘా

- 3 పేజి తరువాయిద

పరీక్షా నివేదికలు రావలసి ఉందన్నారు. నిల్వల తనిఖీతో బాటు, ప్రజాపంపిణీ బియ్యం పౌష్టికతను పెంచేందుకు కలుపుతున్న కెర్నెల్స్ వల్ల రిసైక్లింగ్ బియ్యాన్ని పరీక్షలలో సులువుగా గుర్తించవచ్చునని ఆయన పేర్కొన్నారు. నిర్ధారణ జరిగిన అక్రమ బియ్యం నిల్వలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసామని, అలాగే పిడిఎస్ బియ్యం అక్రమ తరలింపు గొలుసుకట్టు వ్యవస్థలో బియ్యం కొనుగోలుదారుల నుండి ఎగుమతిదారుల వరకూ పాత్రధారులందరినీ గుర్తించి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలియజేశారు. బియ్యం రిసైక్లింగ్ గురించి అందిన సమాచారం అందినపుడే కాకుండా, అనుమానిత నిల్వలపై రాండమ్ గా ఆకస్మిక దాడులు కూడా నిర్వహిస్తున్నామని, ఈ నిఘా, తనిఖీలను అక్రమాలను పూర్తిగా అరికట్టేవరకూ కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. పాలిష్ చేసిన పిడిఎస్ బియ్యం విదేశాలకు ఎగుమతి యాంకరేజి పోర్టు ద్వారానే జరుగుతున్నట్లు గుర్తించామని, ఈ అక్రమ కార్యకలాపాల నిరోధానికి పోర్టు, కస్టమ్స్, పోలీస్, పౌరసరఫరాల తదితర 8 శాఖల సమన్వయంతో ప్రత్యేక తనిఖీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా పోర్టుకు చేరుకునే ప్రధాన రహదారులు, పోర్టు లోపల పిడిఎస్ రిసైక్లింగ్ బియ్యాన్ని గుర్తించేదుకు తగు శిక్షణ కల్పించిన అధికారులు, సిబ్బందితో ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామన్నారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల నియంత్రణకు చేపట్టిన చర్యలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలు, కత్తిపూడి, తునిలలో 13 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసామని తెలియజేసారు. ఈ కౌంటర్ల ద్వారా కందిపప్పును కేజీ 160 రూపాయలకు, స్టీమ్డ్ రైస్ 49 రూపాయలకు, రా రైస్ 48 రూపాయలకు విక్రయిస్తున్నామన్నారు. అలాగే పెరుగుతున్న కూరగాయల ధరల నియంత్రణకు డిమాండు, సరఫరా అంశాలను నిత్యం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు గైకొంటున్నామని జెసి తెలియజేశారు. ఈ సమావేశం లో డిఎస్ఒ ఎం.వీ.ప్రసాద్ డియం-సివిల్ సప్లయ్స్ బాల సరస్వతి, సమాచార శాఖ డిడి డి.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహిని కేశవ స్వామికి 55,555,50 రూ, విరాళం.

- అన్నదాన పథకానికి భారీ విరాళం అందించిన బి. మల్లిఖార్జున్ వాణి దంపతులు





**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 12:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వెలిసిన అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం రాష్ట్ర నదిక్కునుండే కాకుండా ఇతర దేశాల నుండి కూడా స్వామివారి దర్శనానికి విచ్చేస్తారు. శుక్రవారంస్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో అన్నదాన పథకానికి విరాళం అందించారు.

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నికి చెందిన బి. మల్లిఖార్జున్ వాణి దంపతులు కేశవస్వామి కి,గోపాల స్వామి వారిని దర్శించుకొని ఆలయ సన్నిధిలో జరిగే అన్నదాన పథకానికి 55,555.50 రూ విరాళంగాసమర్పించారు. పంపించారు వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ అధికారి శ్రీనివాస్ స్వామి వారి చిత్రపటం అందజేశారు.

## గురుకుల పాఠశాలకు వంట సామాగ్రి పంపిణి .



**ముమ్మిడివరం పెన్ పవర్, రిపోర్టర్, జూలై 12** స్థానిక ఠానేల్ల%శీ%క లో ఉన్న డా. బి. ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలకు సుమారు పదివేల రూపాయలు విలువచేసే వంట పాత్రలు మరియు గోడ గడియారం ను మురముళ్లకు చెందిన వీధి, చంటిబాబు శుక్రవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ కు అందజేశారు, పాఠశాల అవసరతను గుర్తించి సామగ్రి అందజేసిన చంటిబాబును పలువురు అభినందించారు,,,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాభవాని,, ఫేరెంట్స్ కమిటీ చైర్మన్ వడ్డి. శ్యామ్ ప్రసాద్,, జూనియర్ లెక్చరర్ పద్మారాణి, హిందీ టీచర్ ప్రశాంతి, మాజీ చైర్మన్ వడ్డి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ప్రతీ శుక్రవారం డ్రై డే విధానం పాటించాలి



**కరప, పెన్ పవర్, జులై12 :** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతీ శుక్రవారం అందరూ డ్రై డే విధానాన్ని పాటించాలని ఎంపీడీఓ కె.అప్పారావు పేర్కొన్నారు. కరప, వేళంగి, వేములవాడ, ఉప్పలంక, గొర్రిపూడి తదితర గ్రామాల్లో శుక్రవారం ఆయన ఇన్చార్జ్ ఈఓపీఆర్డీ పి శ్రీనివాసరావుతో కల్సి పర్యటించి గ్రామ కార్యదర్శులకు డ్రై డే గురించి వివరించి, తప్పనిసరిగా అమలుచేయాలన్నారు. గ్రామాల్లోని మంచినీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంకులను వారానికొకసారి తప్పనిసరిగా శుభ్రం చేయించాలన్నారు. క్లోరినేషన్ చేసినతర్వాతనే తాగునీరు సరఫరా చేయాలన్నారు. గ్రామకార్యదర్శులు, పంచాయతీ, వైద్యసిబ్బందితో కల్సి గ్రామాల్లోని ఇంటింటికి తెల్లి నీరునిల్వ లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటంవలన డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియా వంటి వ్యాధులకు కారకాలైన దోమలు పెరుగుతాయన్నారు. ఇంటి ఆవరణలో కానీ, కొబ్బరి చిప్పలు, ఫ్లవర్ వాజ్లు, పాతటైర్లు, పాతసీసాలు, రుబ్బురోళ్లు ఇతరపాత్రలలో నీరు నిల్వలేకుండా తగినజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటింటికీ తిరిగి నీరునిల్వ ఉండే ప్రదేశాలు గుర్తించి, శుభ్రంచేయించారు. గ్రామాల్లోని డ్రెయిన్లలో సిల్టు తీయించాలని ఎంపీడీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు కేశవరావు, పి.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 12 :** జగ్గంపేట, కాట్రావులపల్లి సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని జగ్గంపేట విద్యుత్ శాఖ ఏఈ కే రత్నాలరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జగ్గంపేట మరియు కాట్రావులపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులంతా ఈ విషయాన్ని గమనించి డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని కోరారు.

# గ్రామీణ ప్రాంతాల్లో నాటక రంగానికి జీవం పోస్తున్న






- సుబ్బారెడ్డి...
- కాకినాడలో సత్కారం...

**అనపర్తి,పెన్ పవర్,జూలై 12:**ఆదరణ కోల్పోతున్న నాటక రంగానికి పునర్జీవం పోస్తూ ఎందరో కళాకారులకు ఆదర్శంగా నిలుస్తున్న కళాకారుడు, నటుడు తాడి సుబ్బారెడ్డి కళా సేవ స్ఫూర్తిదాయకమని అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు కర్రి భామిరెడ్డి కొనియాడారు. కాకినాడ సూర్య కళా మందిరం లో అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పంపన దయానంద్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన 24 వ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటికల పోటీ నిర్వహించారు. పరిషత్ అధ్యక్షులు కర్రి అచ్యుత రామారెడ్డి అధ్యక్షతన జరిగిన కళాకారుల పురస్కార ప్రధాన కార్యక్రమంలో అనపర్తి మండలం పొలమూరు గ్రామానికి చెందిన సీనియర్ కళాకారుడు, రంగస్థల నటుడు, దర్శకుడు, కళా పోషకుడు తాడి సుబ్బారెడ్డి కి కళా పురస్కారం అందజేశారు . ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఒకప్పుడు కళలకు ఎంతో ఆదరణ ఉండేదని, ప్రస్తుత యుగంలో కూడా అదే స్థాయిలో ఆధునిక కళలకు ధీటుగా గ్రామీణ కళాకారులను ప్రోత్సహిస్తూ, నాటక ప్రదర్శనల ద్వారా కళారంగానికి సుబ్బారెడ్డి ఎనలేని సేవ చేస్తున్నారని ప్రశంసించారు. ఒక నటుడుగా జీవితాన్ని ప్రారంభించిన సుబ్బారెడ్డి అనేక నాటక ప్రదర్శనల ద్వారా ఎంతోమంది కళాభిమానుల మనసులు చూరగొన్నారని అన్నారు. నటనలో ఏ పాత్ర చేసినా దానికి న్యాయం చేయాలనే తపనతో కళామతల్లి సేవలో సుబ్బారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని వక్తలు కొనియాడారు. అనంతరం దుశ్శాలువా, పూలమాలలు, జ్ఞాపిక అందించి ఆయన్ని సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మార్ని జానకీరామ చౌదరి, గోపాల్ సూరాబత్తుల , విశిష్ట అతిధులుగా కళాపరిషత్ గౌరవ అధ్యక్షుడు కర్రి భామిరెడ్డి , కార్యదర్శులు పి. శివ ప్రసాద్, బి, పద్మనాభం, పడాల రవి, నాగిరెడ్డి సతీష్, కె. పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళా పురస్కారం అందుకున్న తాడి సుబ్బారెడ్డి కి పొలమూరు శ్రీ శారదా కళానికేతన్ ప్రతినిధులు సత్తి వీర్రాఘవరెడ్డి, మల్లిడి నాగిరెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి, తాడి సతీష్ రెడ్డి, నల్లమిల్లి కొండబాబు , అంగర వంశీకృష్ణ, కర్రి నాగేశ్వర రెడ్డి, తాడి సత్యనారాయణరెడ్డి, తాడి నాగిరెడ్డి, తాడి బుల్లబ్బాయి, సత్తి సత్యనారాయణ రెడ్డి, సత్తి సత్తి రెడ్డి, పాలకేంద్రం అబ్బు, మానేపల్లి మహేష్, డి.వనములు, నల్లమిల్లి చంద్రశేఖర్ రెడ్డి, సత్తిబాబు, శ్రీను, రామారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

## ప్రయాణాల్లో హెల్మెట్ వాడకం సురక్షితం



జగ్గంపేట, పెన్ పవర్, జూలై 12 : ప్రయాణాల్లో హెల్మెట్ వాడడం ఎంతో సురక్షితమని జగ్గంపేట ఇంచార్జ్ ఎస్ఐ కె.బలరాం అన్నారు. శుక్రవారం జగ్గంపేటలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు హెల్మెట్ల వాడకం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్సై బలరాం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు రోడ్డుపై, ఇళ్లకు, కాలేజీలకు వెళ్లే సమయాల్లోనూ మరియు ఇతర ప్రయాణాల్లో వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ల వాడకం అలవాటు చేసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగేటప్పుడు హెల్మెట్లు ఉండడంవల్ల చాలా కేసులలో ప్రాణాలు దక్కాయని వివరించారు. అలాగే హెల్మెట్ల ఉపయోగాన్ని మరియు భద్రత విద్యార్థులకు తెలియజేశారు.

## మెరుగైన పశుగ్రాసంతోనే పాల దిగుబడి: ఏడీ జాన్సన్

- పశుగ్రాసంపై రైతులకు అవగాహన సదస్సు



**పోడూరు, పెన్ పవర్, జులై- 12:** పశువులకు నాణ్యమైన పశు గ్రాసం అందించడంతోనే ఆశించిన పాల దిగుబడి పొందవచ్చుని పశు సంవర్ధక శాఖ పోడూరు ప్రాంతీయ ఆసుపత్రి సహాయ సంచాలకుడు పి.జయకర్ జాన్సన్ అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కవిటంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వుల్లో పాల దిగుబడి గణనీయంగా పెరగాలంటే పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు అవసరమన్నారు. దాణా ధరలు విపరీతంగా పెరగడంతో పశుగ్రాసం తక్కువ ఖర్చుతోనే పశువులకు మేతను సమకూర్చుకోవచ్చు స్పష్టం చేశారు. దిగుబడిలో పశుగ్రాసంగా సూపర్ సేపియర్ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. మండల పశు వైద్యాధికారులు మాధురి, మహేష్ కుమార్ మాట్లాడుతూ పాల దిగుబడి విషయంలో పశువులు చూడి కట్టడం విషయంలో పశు గ్రాసం మేలు చేస్తుందన్నారు. మేలు జాతి పశుగ్రాసం సీవో-3, 4, 5, ఎపిబిఎన్, లూసీన్, బెర్సీన్ల ప్రాముఖ్యతను వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పాల దిగుబడిని పొందే విధానాన్ని తెలిపారు. పశు పోషణలో పాటించాల్సిన మెలకువలు గురించి రైతులకు సవివరంగా తెలియజేశారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెయ్యదూడలు మాత్రమే పుట్టే వీర్యంను మండలంలోని రైతులకు అందించాలనే ధ్యేయంతో పశుసంవర్ధకశాఖ సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వి ఏ హెచ్ లు నాగలక్ష్మి, తనూజ, యామిని సాయి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై, పత్రికా కార్యాలయాలపై దాడి దారుణం : గుండా రామకృష్ణ





**పెనుమంత్ర, పెన్ పవర్, జులై 12:** జర్నలిస్టులపై పత్రిక కార్యాలయాలపై దాడి దారుణమని ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కన్వీనర్ గుండా రామకృష్ణ విమర్శించారు.విశాఖపట్నం డెక్కన్ క్రానికల్ కార్యాలయంలోకి ప్రవేశించి ఆస్తులు విధ్వంసానికి కారుకులైన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ గుండా రామకృష్ణ అన్నారు. శుక్రవారం మార్టేరు శ్రీలక్ష్మి వరహనరసింహ స్వామి కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీయూడబ్ల్యూజే) నియోజకవర్గ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు సంబంధించి ఇంగ్లీషు దినపత్రిక డెక్కన్ క్రానికల్ పత్రికలో వచ్చిన కథనానికి డెక్కన్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్కు చెందిన కొంతమంది వ్యక్తులు వచ్చి కార్యాలయంలోకి ప్రవేశద్వారం అద్దాలు పగలగొట్టి, పేపర్ నేమ్ బోర్డును తగలబెట్టడం దారుణమన్నారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన మహిళా జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడులకు కారుకులైన వారిని తక్షణమే అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆధునిక ప్రపంచంలో ఎక్కడ ఏమి జరుగుతుందో ఏ ఏ పరిణామాలు సంభవిస్తున్నాయో,ఆర్థిక రాజకీయ సమాజం సాంకేతిక విషయాలు అర్థం చేసుకోవడానికి పత్రికలు వార్తా చానల్లో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రస్తుతం విలేఖరులు ఆర్థికంగానూ వృత్తి పరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమాజ సేవ కోసం నిరంతరం పోరాడుతున్నా ప్రభుత్వపరంగా ఎటువంటి చేయూత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయపరంగా జర్నలిస్టులపై ప్రతిరోజు ఎన్నో దాడులను, బెదిరింపులు ఎదుర్కొంటున్నారని, వీటిని త్రిప్పు కొట్టడానికి జర్నలిస్టు సంఘాలు ఐక్యతతో పనిచేయడానికి ముందు రావాలని కోరారు. మీడియా స్వేచ్ఛ సమాజానికి, వ్యక్తి జీవనానికి అత్యంత కీలకమైందని సీనియర్ జర్నలిస్టు విజయరాజు అన్నారు. పత్రికా స్వేచ్ఛను నియంత్రించడం అంటే సమాజాన్ని అంధకారంలోకి నెట్టేయడమే అని వాపోయారు. జర్నలిస్టులకు సంక్షేమం,రక్షణ కల్పించడంలో పాత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టులను కొత్త ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు గుత్తుల సాల్మన్ దొర మాట్లాడుతూ గతంలో జర్నలిస్టులను చులకన చేస్తూ కనీస సౌకర్యాలను దూరం చేశారని, కొత్త ప్రభుత్వం ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, హెల్త్ ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని కోరారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్, న్యూస్ ఎడిటర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నల్లిమిల్లి విజయరాజు మానవతా స్వచ్ఛంద సంస్థ పెనుగొండ శాఖ అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా గూండా రామకృష్ణ నేతృత్వంలో జర్నలిస్టులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గా వి.విజయకుమార్(హేలపురి న్యూస్)ను నియమించగా,పి.మోహన్ రావు,జి.రాజశేఖర్,ఎన్.సుబ్బరాజు,కె.వెంకటేశ్వర్లు,టి.శేఖర్(వార్త ),వి.జయరాజు,టి.రాంబాబు,కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్ర అభివృద్ధి....

- యాడాలి రాంబాబు
- జగపతినగరంలో మొక్కలు నాటిన భాజపా శ్రేణులు...





**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 12 :** సమిష్టి కృషితో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని, డబుల్ ఇంజన్ సర్కార్ పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టనుందని భాజపా మండల అధ్యక్షులు యాడాలి రాంబాబు తెలిపారు. జగపతినగరంలో రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాజపా మండల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా తోట సర్వరాయుడు, మట్ట మంగరాజు, దాట్ల కృష్ణ వర్మ, సింగిలి దేవి సత్తిరాజు, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు చిట్రా పాపారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశం అనంతరం రామాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జ్యోతుల దుర్గాప్రసాద్, దొడ్డ అప్పారావు, బుద్ధ వీర వెంకట సత్యనారాయణ, మండల బీసీ మోర్చా అధ్యక్షులు శరకణం రాజబాబు , మండల సెక్రెటరీ కంట కాశీ విశ్వనాథ్, మండల మాజీ అధ్యక్షులు తంగేడిపల్లి గన్ని రాజు, కార్యవర్గ సభ్యులు, బూతు అధ్యక్షులు, శక్తి కేంద్రాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## లలిత అమ్మవారికి మొక్కు చెల్లించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి...



**అనపర్తి,పెన్ పవర్,జూలై 12.**మన్యం జిల్లా మక్కువ మండలం పాపయ్యవలసలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికల సమయంలో భక్తులు మొక్కుకున్న మొక్కును శుక్రవారం తీర్చుకున్నారు. ఎన్నికలలో ఘన విజయం సాధించడంతో శ్రీ లలితా దేవి అమ్మవారి పీఠంలో వారాహి నవరాత్రులు సందర్భంగా శ్రీ లలితా దేవి అమ్మ వారిని దర్శించి, పీఠాధిపతులు శ్రీ లలితాదేవీ ఆశీర్వచనం పొందారు. తోలుత రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రత్యేక ప్రతిభావంతుల హక్కులకై అవగాహన సదస్సు






**కొత్తపేట,పెన్ పవర్ జూలై12:**కొత్తపేట రోటరీక్లబ్ లో శుక్రవారం చైల్డ్ రైట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ల్యాంప్ స్వచ్ఛంద సేవా సంస్థ గుంటూరు వారి సహకారంతో, ప్రత్యేక ప్రతిభావంతుల కలయిక సంస్థ డైరెక్టర్ బడుగు సుబ్బాయమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతుల హక్కుల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లాంప్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దివ్యాంగులకు 6000 పెన్షన్ రెట్టింపు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడుదేనని ,కొన్ని చిన్న చిన్న పొరపాట్లు ఉన్నాయిని , వాటిని త్వరలోనే సరిచేస్తామని నిజమైనా అర్హులకు 15000 వచ్చేలా చేస్తామని ముందు ముందు ఏది అవసరమైన ప్రభుత్వ పరంగా మీకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈనేపథ్యంలో ల్యాంప్ సంస్థ వారు ముద్రించిన ఆంధ్రప్రదేశ్ బాలల విన్నపములు తో కూడిన విభిన్న ప్రతిభవంతులు హక్కులు, వారి అవసరాలు గురించి వాల్ పోస్టర్స్ ను ఎమ్మెల్యే సత్యానందరావు ఆవిష్కరించారు. అనంతరం లాంప్ డైరెక్టర్ సాల్మన్ పాల్ ఎమ్మెల్యే బండారుకి మెమొంటో అందించి సాలువాతో సత్కరించారు ఈసందర్భంగా సాల్మన్ పాల్ మాట్లాడుతూ హక్కులనేవి ప్రతి ఒక్కరికి సమానంగా ఉన్నాయని, అయితే వాటిని సాదించడంలో దివ్యాంగులు వెనుకబడ్డారని ,కాబట్టి మా వంతు సహాయ సహకారాలు మేము అందిస్తున్నామని,అంతేకాకుండా విద్య ,ఆరోగ్యము ,విషయంలో వారికి ఆర్థికంగా సహాయం అందిస్తున్నామని ,ఇలాంటి అవగాహన సదస్సులు పలు జిల్లాల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. స్పెషల్ ఫెసిలిటేటర్ మహిమ రావు , 2016 దివ్యాంగుల చట్టంలో పొందుపరిచిన 21 రకాలైన దివ్యాంగులు వారికి ఉన్న హక్కులు, సదరం పింఛన మొబిలిటీ కి సంబంధించిన పరికరాలను ఏ విధంగా తీసుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మండలం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కంఠంశెట్టి శ్రీనివాస్ ,సీనియర్ నాయకుడు గుబ్బల మూర్తి, అంగనవాడి టీచర్, ఆశ వర్కర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు, నియోజకవర్గస్థాయిలో ఉన్న విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

## శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేత

**పోడూరు పెన్ పవర్ జూలై -12:**
పెనుమదం పెనుమాదం విద్యుత్ ఉపకేంద్ర పరిధిలో 33%ఎజ% లైన్ మరమ్మత్తులు కారణంగా మండలంలో పెనుమదం,అప్పన్న చెరువు, గుమ్ములూరు, పైడవ, రావిపాడు, రాజులగరువు గ్రామాలకు శనివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ బి. సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**పెనుమంత్ర, పెన్ పవర్,జులై12:**శనివారం ఆలమూరు 33/11%ఎజ% సబ్ స్టేషబ్ పరిధిలో లైన్ మరమ్మత్తుల కారణంగా మండలం లో ఆలమూరు, ఒడూరు, నెలమూరు, భట్లమగుటూరు, వెలగలవారి పాలెం గ్రామలకు శనివారం ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఈఈ బి. సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. వినియోగదరులు సహకరించాలని ఆయన కోరారు.

## అంటు వ్యాదుల నిర్మూనకై అవగాహన కల్పించిన మున్సిపల్ సిబ్బంది.





**అమలాపురం టౌన్, పెన్ పవర్, జూలై 12:**ఫ్రై డే" – డ్రై డే కార్యక్రమంలో భాగంగా అమలాపురం పట్టణము 30వార్డుల నందు ప్రతి ఇంటిని సందర్శించి అతిసార కేసుల నియంత్రణ చర్యల్లో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రతపై మరియు వర్షాకాలంలో దోమలు నివారణపై ప్రజలకు అవగాహన కల్పించి సీజనల్ వ్యాధులు,అతిసార వ్యాధి (డయేరియా) వ్యాధులు రాకుండా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమములో మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కాజులూరు,పెన్‌పవర్,జూలై12:**మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 33/11 కే వీ గొల్లపాలెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సూర్యనారాయణ మీడియాకు తెలిజేశారు. 11 కే వీ ఫీడర్స్ లో పరిధిలోని ఆర్యవటం, గొల్లపాలెం, బందనపూడి ,మొగలి పాలెం, శలపాక,తనుకువాడ,శీల,ఒంటితాడి,మంజేరు,టి మామిడాడ,గొర్రి పూడి, పెనుమళ్ల , అంద్ర%శీ%గి, తనుమళ్ల, పెదపాటి గరువు,గ్రామాలతోపాటు కరప మండలం పెద్దాపురప్పాడు, యండమూరు, విజయరాయుడుపాలెం, జగన్నాధగిరి, తదితర గ్రామాలకు గృహ విద్యుత్ వియోగదారులకు ,ఆక్వా ,ఇండస్ట్రీయల్ ఏరియాలకు సబ్‌స్టేషన్ మరమ్మతుల్లో భాగంగా విద్యుత్ సప్లై నిలిచిపోతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఉద్యానవన యూనివర్సిటీలో నియామకాలపై విచారణ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 12:**స్థానిక ఉద్యానవన యూనివర్సిటీలో జరిగిన నియామకాలపై విచారణ చేయిస్తానని తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. యూనివర్సిటీలో శుక్రవారం వివిధ శాఖల అధిపతులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2007లో 300 ఎకరాల్లో వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీని నిర్మించారని తెలిపారు. అప్పటి ఐఏఎస్ భాను ఈ యూనివర్సిటీని మంజూరు చేశారని తెలిపారు. ఈ యూనివర్సిటీకి మరింత భూమి కావాలని ప్రభుత్వాన్ని కోరుతూ యూనివర్సిటీ అధికారులు లేఖ రాశారని తెలిపారు. 2019 నుండి 2024 వరకు ఈ యూనివర్సిటీ లోని కార్యకలాపాలు నిర్వీర్యం అయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం ఈ యూనివర్సిటీకి నిధులు వెచ్చించకపోవడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడడంతో పాటు సక్రమంగా విధులు నిర్వహించడానికి సిబ్బంది లేరని చెప్పారు. ఈ విషయాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి యూనివర్సిటీని సక్రమ పంథాలో పెడతామని ఎమ్మెల్యే చెప్పారు. రాజకీయ నాయకుల ప్రోత్బలంతో యూనివర్సిటీలో నియామకాలు జరిగాయని నాలుగైదు నెలల క్రితం యూనివర్సిటీలో ఔట్సోర్సింగ్ విధానం ద్వారా ప్రజా ప్రతినిధులు 25 పోస్టులను డబ్బులు తీసుకుని నియామకాలు చేశారని వివరించారు. ఎన్ఐటి, ఆంధ్ర యూనివర్సిటీ క్యాంపస్, హార్టికల్చర్ యూనివర్సిటీ లో నియామకాలు అవినీతి ద్వారా లంచాలు తీసుకొని చేపట్టారని తెలిపారు. మంత్రులు ఎమ్మెల్యేలు లంచాలు తీసుకుని నియమించారని దీనిపై విచారణ చేయిస్తానని ఎమ్మెల్యే బొలిశెట్టి హెచ్చరించారు. డబ్బులు ఇచ్చి ఉద్యోగాలు వేయించుకుని సంస్కృతిని విడనాడాలని ఆ రోజులు పోయాయని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఇకనుంచి నియామకాలు జరుగుతాయని చెప్పారు. యూనివర్సిటీలో ఎటువంటి కొత్త పరిశోధనలు చేయలేదని తెలిపారు. ఎక్కడ వంగడాలు తయారు చేయకుండా తూర్పుగోదావరి జిల్లాలోని కడియపులంక నుంచి మొక్కలను తీసుకుని వచ్చి ఇక్కడ వివిధ కార్యక్రమాల్లో ప్రదర్శించారని తెలిపారు. ఈ హార్టికల్చర్ యూనివర్సిటీలో కొత్త తరహా వంగడాలను తయారుచేసి ఇతర యూనివర్సిటీల కంటే ఆదర్శంగా ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కోరారు. యూనివర్సిటీలో కోటి 50 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన ఫర్నిచర్ పై విచారణ చేయిస్తానని అవి ఎక్కడ వినియోగించారని రిజిస్టర్ శ్రీనివాసులు ను ఎమ్మెల్యే ప్రశ్నించారు. వాటికి సంబంధించిన బిల్లులు ఉన్నాయా తాను మరల యూనివర్సిటీని సందర్శిస్తానని అప్పటికి అన్ని వివరాలతో తన వద్దకు తీసుకురావాలని ఆదేశించారు. లంచాలు ఇచ్చి ఉద్యోగాలు పొందిన వారిని బయటకు పంపిస్తామని స్పష్టం చేశారు.మూడు కోట్ల రూపాయలతో సోలార్ సిస్టమును ఏర్పాటు చేశారని, వాటిని ఎందుకు మెయింటినెన్స్ చేయడం లేదని ప్రశ్నించారు. సోలార్ సిస్టం ఉన్నా, యూనివర్సిటీలోని హాస్టల్లో ఎందుకు కరెంటు కొరత ఉంటుందని ఎమ్మెల్యే యూనివర్సిటీ అధికారులను ప్రశ్నించారు. యూనివర్సిటీలోకి రావడానికి వీలు లేకుండా సెక్యూరిటీ సిబ్బంది పాత్రికేయులను ఇబ్బందులు పెడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీనిపై ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరు ఎటువంటి అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని ఏదైనా సమస్య ఉంటే తప్పనిసరిగా పత్రికలు రాయాలని, లేదా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అంతేకాకుండా యూనివర్సిటీలోని హాస్టల్లో ఉంటున్న విద్యార్థినులను ఇబ్బందులు పెడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై విచారణ చేయాలని సిఐను ఎమ్మెల్యే ఆదేశించారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 12:**మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం అని మేనేజింగ్ ట్రస్టీ సుంకర నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని లింగంపర్తి గ్రామంలో మహిళలకు మగ్గం వర్క్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. దీనికి ముఖ్య అతిధులుగా మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెద బాబు విచ్చేసి మగ్గం వర్క్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఆర్థికంగా బలపడాలని సదుద్దేశంతో డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. మేనేజింగ్ ట్రస్టీ నాగేశ్వరరావు, సుంకర వీరస్వామి లు మాట్లాడుతూ ఇప్పటివరకు ఏలేశ్వరం మండలంలో నాలుగు చోట్ల మహిళలకు మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ కేంద్రాలు నిర్వహించాం అన్నారు. డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ మగ్గం వర్క్ లో శిక్షణ తీసుకున్న ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తే కుటుంబం ఒడిదొడుకులు లేకుండా సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించగలరు అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సందక వీరఘని లక్ష్మి మహిళలకు మగ్గం వర్క్ లో శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు చిక్కాల లక్ష్మణరావు, పడాల ప్రభాకర్, పెంటకోట శ్రీధర్, టిడిపి ఎస్టీ సెల్ సెక్రెటరీ విజయ్ కుమార్, కట్టా రంగబాబు, చిదంబరం,వీఆర్ఓ నూకతాటి ఈశ్వరరావు, దివాన్ చెరువు కి చెందిన ఫౌండేషన్ సభ్యులు, సుమారు 60 మంది మహిళలు మగ్గం వర్క్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫోర్ బై కెనాల్ వద్ద వ్యక్తి గల్లంతు



**మోతుగూడెం ,పెన్ పవర్ ,జూలై 12:**ఫోర్ బై కెనాల్ వద్ద శుక్ర వారం ఒక వ్యక్తి గల్లంతు ఆయన సంఘటన నెలకొన్నది, మోతుగూడెం ఎస్ఐ గోపాల్ రావు తెలియజేసిన వివరాల ప్రకారం అంబేద్కర్ కోనసీమ జిల్లా చింతలూరు గ్రామం లో ఉంటున్న వెర్రి మురళీకృష్ణ (24) తన స్నేహితులైనటువంటి సాయిరాజ్, దుర్గ ,గౌతమ్ మరియు లక్ష్మణ్ తో కలసి మోతుగూడెం పంచాయతీ పరిధిలో ఉన్న పుష్ప బ్రిడ్జి వద్దకు వెళ్లారు, సాయంత్రం ఐదు గంటల సమయంలో పుష్ప బ్రిడ్జి వద్ద కాలుజారి కెనాల్ లో పడిపోయాడు ఇప్పటివరకు ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనీ తెలిపారు

## పట్టుబడిన మద్యం ధ్వంసం చేసిన పోలీసులు



**మోతుగూడెం, పెన్ పవర్, జూలై 12:**బొడ్డగండి పంచాయతీలో ఉన్న డొంకరాయి పోలీస్ స్టేషన్ లో నమోదైన పలు కేసుల్లో పట్టుబడిన సుంకం చెల్లించని మద్యాన్ని చింతూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాహుల్ మీనా ఆధ్వర్యంలో మధ్యవర్తులైన ముకునూరు విఆర్ఓ గొంది మోహన్, సవరం సంతోష్ ల సమక్షంలో, డొంకరాయి ఎస్సై శివ కుమార్, చింతూరు ఎస్సై ఆర్ వెంకటేషులు మరియు సిబ్బంది సాయంతో అల్లూరి సీతారామరాజు ఎస్పీ తుహిన్ సిన్హా ఇచ్చిన ఆర్డర్స్ పై 17 రాయల్ చాలెంజర్స్ ఫుల్ బాటిల్స్, మాన్షన్ హౌస్ 13 హాఫ్ బాటిల్స్,
348 కింగ్ ఫిషర్ బీర్లు, ఓల్డ్ అడ్మిరల్ 9( 90%ఎశ్రీ%) , ఓల్డ్ అడ్మిరల్ 2(180%ఎశ్రీ%) ఇతర రాష్ట్రాల నుండి సుంకం చెల్లించని మద్యాన్ని, సారా 30లీటర్లు ధ్వంసం చేశారు.

## త్రిబుల్ ఐటీకి ఇద్దరు విద్యార్థులు ఎంపిక



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 12 :** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్నటువంటి ఇద్దరు విద్యార్థులు త్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీఎస్ రంగారావు తెలిపారు. జగ్గంపేట చరిత్రలో త్రిబుల్ ఐటీకి ఎంపిక కావడం ఇదే మొదటిసారి అని అన్నారు. ఎంపికైన బాకూరి జ్యోతిక దేవి అపురూప రమ్య, దేని సునంద్ ను శుక్రవారం హెచ్ఎం రంగారావు ఇతర ఉపాధ్యాయ బృందం సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రంగారావు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్నటువంటి ప్రతి విద్యార్థి మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నామాల కృష్ణమోహన్, వి.ఎస్.ఎన్ మూర్తి, బుట్టా శ్రీనివాసరావు, దాడి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాభారతి నూతన అధ్యక్షులు గా నీయమితులైన శరత్ బాబును సన్మానించిన చిన్ననాటి స్నేహితులు.



**అమలాపురం టౌన్, పెన్ పవర్ జూలై 12:**అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖులు ఒలింపిక అసోసియేషన్ అధ్యక్షులు అల్లాడి శరత్ బాబు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా క్రీడాభారత్ నూతన అధ్యక్షులుగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం బాల్య స్నేహితురాలు అమలాపురం సాయి సంజీవని మహిళా వాకర్స్ యోగ ఆరోగ్య సేవా సంస్థ అధ్యక్షురాలు, శ్రీ శ్రీ కళావేదిక జిల్లా మహిళ కార్యవర్గ సభ్యురాలు నంది పురస్కార గ్రహీత జల్లి సుజాత,మరో చిన్ననాటి స్నేహితుడు యాళ్ళ పుండరీకాక్షం (బాబి) లు అల్లాడ శరత్ బాబు ను పుష్పగుచ్ఛంతో
తో పండిత శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శరత్ బాబు నాయకత్వంలో క్రీడారంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. అదేవిధంగా స్నేహితుడు బాబీ మాట్లాడుతూ ఒలింపిక్ అసోసియేషన్ ద్వారా కోనసీమలో ఎందరో సమర్థులైన క్రీడాకారులను తీర్చిదిద్దారని ఆయన అన్నారు. సన్మాన కార్యక్రమంలో పి .రాంబాబు పాల్గొని శరత్ బాబును అభినందించారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ తనను సన్మానించిన బాల్య స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు.





**అమలాపురం టౌన్,పెన్ పవర్, జూలై 12:**మాజీ మున్సిపల్ చైర్మన్ జనసేన సీనియర్ నాయకులు యాళ్ల నాగ సతీష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన ఇంటి దగ్గర బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొండేటి ఈశ్వర్ గౌడ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దూరి రాజేష్ లు దుశ్శావాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం టౌన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్ ఆర్టిఐ జిల్లా కన్వీనర్ అరిగిల తేజ వెంకటేష్ బొంతు ఉదయ్ కాపు సంఘం నాయకులు పోలిశెట్టి బాబులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

- పెద్దాపురం డీఎస్పీ లతాకుమారి

**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 12 :** ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పెద్దాపురం డీఎస్పీ కె. లతాకుమారి అన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలపై మండల పరిధిలోని దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో డీఎస్పీ లతాకుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రవాణా, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో డీఎస్పీ మాట్లాడుతూ సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జరిమానాలు విధించడంతో పాటు జైలుశిక్ష పడుతుందని హెచ్చరించారు. అలాగే వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. వాహనదారులు, పాదచారులు నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు, సీఐ వై. రవికుమార్, ఎస్ఐ వెలుగుల సురేష్, పెద్దాపురం మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ మేడపాటి హరనాథరెడ్డి, తిరుపతి సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, జిల్లా మానవ హక్కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ, న్యాయవాదులు మడికి రాంబాబు, అత్తిలి ప్రభూజీ, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## వాటర్ ట్యాంకును పరిశీలించిన వాసంశెట్టి సత్యం

- పలు సమస్యలపై దృష్టి
- మున్సిపల్ అధికారులతో వార్డుల్లో పర్యటన
- షాపులపై అధికారులు శ్రద్ధవహించాలి



**కాజులూరు, పెన్‌పవర్, జూలై 12:** నగర మున్సిపల్ అధికారులతో కలిసి మంత్రి సుభాష్‌తండ్రి వాసంశెట్టి సత్యం రామచంద్రపురం పట్టణంలోని థియేటర్ ఎదురుగా ఉన్నవాటర్ ట్యాంకును పరిశీలించారు. శుక్రవారం ఆయన పలు వార్డుల్లో పర్యటించి పలు పలు సమస్యలపై అధికారులను ఆరా తీశారు. కొన్ని షాపులు మూసివేసి ఉండటాన్ని ఆయన గమనించారు. అద్దెలకు ఇచ్చిన షాపులపై ఆయన ఆరా తీసారు. మార్కెట్‌లో వ్యాపరస్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. నిరుపయోగంగా ఉన్న రైతుబజార్లను ఆయన పరిశీలించారు. అయితే రైతు బజారా నిర్మాణాలను ప్రణాళికా బద్ధంగా నిర్మించలేదని, వ్యాపారస్తులకు ఉపయోగ పడేవిధంగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే రైతు మార్కెట్‌కు ఎదురుగా ఉన్న ఖాళీ స్తలంను పట్టణ ప్రజలు వినియోగించుకునే విధంగా తయారు చేయాలన్నారు. పట్టణ ప్రజలకు సానిటేషన్ విషయంలో అధికారులు దృష్టిపెట్టాలన్నారు. మంచినీటి సదుపాయం విషయంలో ప్రజలు ఎవరూ ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులదే అన్నారు. ఇలా పలు పలు సమస్యలపై ఆయన దృష్టిపెట్టారు. ఈ సమస్యలన్నింటిని కార్మికశాఖ మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారం అయ్యేందుకు కృషిచేయడం జరుగుతుందని వాసం శెట్టి సత్యం పటణ ప్రజలకు , నాయకులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు మున్సిపల్ కమిషనర్, వార్డు కౌన్సిలర్లు అంకం శ్రీను, నానాజీ, పట్టణ అధ్యక్షులు కడియాల రాఘవన్, గరికిపాటి సూర్యనారాయణ, కొమర వీర్రాజు, కంచుమర్తి బాబూరావు, పలివెల రాజు, బలరాం, శ్రీనివాస్ దొరబాబు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూలై 12:** స్థానిక ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజాదర్బార్లో ఇచ్చిన ఫిర్యాదుతో డ్రైనేజీ సమస్య పరిష్కారమైంది. మండలంలోని కుంచనపల్లి సమీపంలోని ద్వారకా నగర్ లో ఇటీవల కురిసిన వర్షాలు వల్ల డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షం నీరు ఎక్కడ అక్కడే నిలిచిపోయింది. దీంతో కాలనీవాసులు స్థానిక ఎమ్మెల్యే నిర్వహించే ప్రజాదర్బార్లో ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ స్పందించి కుంచనపల్లి గ్రామ కార్యదర్శి బ్రహ్మం ను ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో ఆయన జెసిబితో నీరు వెళ్లే మార్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నాగరాజు, జగదీష్, మల్లి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరావు, కార్యదర్శి బ్రహ్మం మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో ఈ సమస్య పరిష్కారం అయిందని తెలిపారు.

## రామచంద్రపురంలో వాహన తనిఖీలు



**కాజులూరు, పెన్‌పవర్, జూలై 12:** రామచంద్రపుం ఎస్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో వాహన తనిఖీలు నిర్వహించారు. బైక్‌లపై వెలుతున్న వాహనదారుల రికార్డులు పరిశీలించారు. అలాగే ఎస్ఐ వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ట్రిపిల్ రైడింగ్ చేయడం, బైక్ రేసింగ్ లాంటివి చేస్తే కేసులు తప్పవన్నారు. బైక్‌పై వెలుతున్నపుడు ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. రామచంద్రపుం మెయిన్ రోడ్డులో నిర్వహించన వాహన తనిఖీల్లో ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది కూడా ఉన్నారు.

## కొబ్బరి మొక్కలు నాటిన నాయకులు



**రంగంపేట, పెన్ పవర్, జులై 13:** మండలంలోని వడిశలేరు గ్రామ పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 350 కొబ్బరి మొక్కలు నాటుతున్నట్లు ఏపీవో జి. వెంకటేశ్వర్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన కొబ్బరి మొక్కలను జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవిందు, సర్పంచ్ కొల్లాటి శ్యామలావతి, ఇంచార్జ్ ఎండిఓ పి.వెంకటరత్నం కొబ్బరి మొక్కలు నాటి ప్రారంభించారు. గ్రామంలో ఊర చెరువు గట్టుపై 200 మొక్కలు, చాగల్నాడు కాలువ గొట్టుపై 150 మొక్కలు నాటి మొక్కలకు ఉపాధి హామీ పథకం ద్వారా సంరక్షణ కల్పించినట్లు ఏపీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుల వెంకట్రావు, మాచిన వెంకన్న దొర, బద్ది వరప్రసాద్, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఎస్.డి.ఉమెన్స్ కళాశాల అభివృద్ధికి కృషి





- కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు

**కాకినాడ. పెన్ పవర్ జులై 12 :** కాకినాడ అన్నవరం సత్యవతీ దేవి గవర్నమెంట్ బాలికల కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలోనే అన్నవరం సత్యవతీదేవి గవర్నమెంట్ బాలికల జూనియర్ కళాశాల ఆదర్శంగా ఉండే విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ అన్నవరం సత్యవతీ దేవి గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో ఇంటర్ విద్యార్థులకు నోటు పుస్తకాలు కళాశాల ప్రిన్సిపాల్ మూర్తి రాజు అధ్యక్షతన ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమెన్స్ కాలేజీలో సీటు కోసం డిమాండ్ అధికంగా ఉండేదని క్లాస్ రూమ్ లేకపోవడం వలన సీట్లు సర్దుబాటు చేయవలసిన పరిస్థితి నెలకొందన్నారు. గతంలో తాను అధికారంలో ఉన్నప్పుడు కళాశాలకు నూతనంగా బిల్డింగు ఏర్పాటు చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే విద్య కు అధిక ప్రాథమిక ఇవ్వడం జరుగుతుందని, రాబోయే కాలంలో కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ వి అనంతలక్ష్మి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మూర్తి రాజు, దన కృష్ణ, ఎం. సువర్చల, ఎం. వసంత, ప్రమీల రాణి, టీడీపీ నాయకులు చొక్కా గిరి, బడే కృష్ణ, సాయినాథ్, చంటి, మౌళి, ప్రవీణ్, సప్తగిరి , కోనాడ ప్రకాష్, గంటి కుసుమహరి, ఏ. సత్యానందరావు, కె.ఎస్ ప్రసాద్, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో ముగ్గురికి డయేరియా

- పరామర్శించిన కమిషనర్
- మంచినీటి నమూనాల పరిశీలన
- స్పెషల్ శానిటేషన్ కు ఆదేశాలు



**కాకినాడ. పెన్ పవర్ జులై 12 :** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని పరలోపేట, దుమ్ములపేట ప్రాంతాలలో ముగ్గురు డయేరియా తో బాధపడుతూ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వి చరణ్ ఇతర అధికారులు శుక్రవారం రాత్రి జిజిహెచ్ కు వెళ్లి వీరిని పరామర్శించారు. వీరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడి వైద్యులకు కమిషనర్ సూచించారు. 10వ డివిజన్ పరిధిలోని దుమ్ములపేట, పరలోపేట ప్రాంతాలకు చెందిన ముగ్గురు డయేరియా తో బాధపడుతున్నారని సమాచారం అందుకున్న కమిషనర్ వెంకటరావు... నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వీ చరణ్, ఈఈ మాధవి తో కలిసి ఆ ప్రాంతాలను సందర్శించారు. బాధితులు నివసించే పరిసర ప్రాంతాల ఇళ్ల వద్ద మంచినీటి నమూనాలను పరిశీలించారు. పరీక్షల అనంతరం నగరపాలక సంస్థ ద్వారా సరఫరా అవుతున్న మంచినీటిలో ఎటువంటి కాలుష్యం లేదని నిర్ధారణకు వచ్చారు. ప్రజలతో మాట్లాడి ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటరావు మాట్లాడుతూ ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డయేరియా నేపథ్యంలో పరలోపేట, దుమ్ములపేట ప్రాంతాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని ఎంహెచ్ఓ ను ఆదేశించారు. సర్వేలెన్స్ బృందాలను కూడా పంపి డయేరియాకు గల కారణాలను గుర్తించాలని సూచించారు. వీరి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ లాజర్, పలువురు నగరపాలక సంస్థ అధికారులు ఉన్నారు.

# గొల్లపాలెంలో మధ్యాహ్నం భోజనం పై ఏడీ అసంతృప్తి



- విద్యార్థులకు సరిపడే విధంగా వండాలి
- హై స్కూల్ ను పరిశీలించిన విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్

**కాజులూరు, పెన్ పవర్, జూలై 12:** మండల పరిధిలోని గొల్లపాలెం జడ్పీ హైస్కూల్ ను శుక్రవారం కాకినాడ విద్యాశాఖ ఉపసంచాలకులు పి నాగేశ్వరరావు పరిశీలించారు. ముందుగా మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరును ఆయన పరిశీలించారు. విద్యార్థులతో పాటు ఆయన కలిసి భోజనం ఏడీ చేశారు. విద్యార్థులకు పెడుతున్న భోజనాలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. 400 మంది విద్యార్థులకు గాను, 179 మంది విద్యార్థులు హాజరుకావడాన్ని ఆయన పరిశీలించారు. అంతకుముందు రోజువారి మెనూ ఎక్స్ చిక్కిలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎండియం సిబ్బందికి తగు సూచనలు చేశారు. పిల్లల సంఖ్య పెరిగే విధంగా చూడాలని ఆదేశించారు. ఎం డిఎం గ్రూపు భోజనం రుచికరంగా చేయడం లేదని స్పష్టం చేశారు. భోజనాలు ఇలాగే కొనసాగితే ఎం డి ఎం గ్రూపును రద్దు చేసి వేరే గ్రూప్ కి అప్పగించడం జరుగుతుందని హెచ్చరించారు. ఆర్వో ప్లాంట్ గార్డెన్ శానిటేషన్ పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం ఎండిఎం విషయంలో ఏడి ముందుగా పిల్లల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాలు

రంగంపేట, పెన్ పవర్, జులై 13: రంగంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు రాజమండ్రి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వార్షిక మరమ్మత్తుల నిమిత్తం సబ్‌స్టేషన్ పరిధిలో గల రంగంపేట, చంద్రేడు, రాయవరం, కోటపాడు వెంకటాపురం, సుభద్రంపేట, దొడ్డుగుంట గ్రామాలకు, వ్యవసాయ బోర్లకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగునని ఆయన తెలిపారు. వినియోగదారులు వారికి సహకరించాలని కోరారు.

## హైస్కూల్ విద్యార్థులకు కిట్లు పంపిణీ



**రంగంపేట, పెన్ పవర్, జులై 12:** మండలంలో పలు హైస్కూలలో విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన స్టూడెంట్ కిట్లను, పుస్తకాలను పంపిణీ చేశారు. రంగంపేట గ్రామంలో హైస్కూల్లో విద్యార్థులకు బీజేపీ మండల అధ్యక్షుడు ఎం.సాయిరాం, గ్రామ శాఖ అధ్యక్షుడు పోతుల సత్యనారాయణ, వి. మాణిక్యం, దుర్గారావు తదితరులు స్టూడెంట్స్ కిట్స్ అందించారు. వడిశలేరు గ్రామంలో హై స్కూల్ నందు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవిందు, సర్పంచ్ కొల్లాటి శ్యామలావతి, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు మాచిన వెంకన్న దొర, పోతుల వెంకట్రావు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్ది వరప్రసాద్, ప్రధాన ఉపాధ్యాయులు దాట్ల అరుణ తదితరులు విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ అందించారు. అచ్చుతాపురం గ్రామంలో రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి నీలపాల త్రిమూర్తులు, తదితరులు స్టూడెంట్స్ కిట్స్ అందించారు. సింగంపల్లి, దొడ్డిగుంట గ్రామాలలో జడ్పిటిసి సభ్యుడు పేపకాయల రాంబాబు, ఎన్డీఏ కూటమి నాయకులు విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎండిఓ పి. వెంకటరత్నం, మండల విద్యాశాఖ కే. శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి 2 పి.మధుసూదనరావు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రం ఆకస్మిక తనిఖీ



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 12 :** పెద్దాపురం పట్టణంలో స్థానిక మహాత్మా గాంధీ పాఠశాలలో గల భవిత కేంద్రాన్ని రాష్ట్ర సహిత విద్య కన్సల్టెంట్ డాక్టర్ డాక్టర్ వై. నరసింహం, జిల్లా సహిత విద్య సమన్వయకర్త చామంతి నాగేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఏవిధంగా విద్యను బోధిస్తున్నారు, ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నారా, లేదా తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్రానికి సంబంధించిన అన్ని రికార్డులు, సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఈ. ప్రభాకరశర్మ, చౌదరి, భవిత సిబ్బంది బి. దుర్గాప్రసాద్ రెడ్డి, బి. ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సమావేశం



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 12 :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్టు పెద్దాపురం ఎంపీడీవో మాదిరెడ్డి ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పెంకే సత్యవతి అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరగనున్న ఈ సమావేశంలో మండల పరిధిలో ఉన్న గ్రామాల్లో సమస్యలపై చర్చ జరుగుతుందని ఆమె తెలిపారు.

# నిత్యవసర సరుకుల ధరలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు

- ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ. పెన్ పవర్ జూలై 12:**భారంగా మారిన నిత్యవసర సరుకుల ధరలను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతుబజార్లు, పెద్ద సంస్థాగత, రిటైల్ దుకాణాల వద్ద సరసమైన ధరలకే నాణ్యమైన సరుకులు విక్రయించే కార్యక్రమాన్ని శుక్రవారం కాకినాడ పట్టణం పరిధిలోని గాంధీనగర్ రైతు బజార్ లో కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పౌరసరఫరాలశాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకునే క్రమంలో తొలిత పింఛన్ల పెంపు, ఉచిత ఇసుక విధానంతో పాటు నేడు సామాన్య ప్రజలకు భారంగా ఉన్న నిత్యవసర సరుకుల ధరలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో గతంలో 181 రూపాయలు ఉన్న కందిపప్పును 160 రూపాయలకు,
రూ.55.85 స్టీమ్డ్ బియ్యాన్ని రూ.49కి, రూ.52.40 ఉన్న సోనా బియ్యాన్ని 48 రూపాయలకు అందిస్తున్నామన్నారు.నిత్యవసర ధరలు ప్రజలకు భారం తగ్గించేలా కూటమి ప్రభుత్వం అంచెలంచెలుగా రైతు బజార్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు.పట్టణాల పరిధిలో పెరిగిన జనాభా కనుగుణంగా రైతు బజార్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. జనాభా ప్రాతిపదికన రైతులతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రైతు బజార్లు ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ నిత్యవసర సరుకులు అన్ని రైతు బజార్ లోని మాత్రమే కాకుండా పట్టణ ప్రాంతాల్లో ఉన్న డీమార్ట్, స్పెన్సర్, రిలయన్స్, విజేత ఇతర మార్టుల్లో ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే కందిపప్పు, బియ్యం అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు.
కార్యక్రమంలో డీఎస్వో ఎంవీ ప్రసాద్, డీడీ అమృత్ సీహెచ్ ప్రసాదరావు, ఎంహెచ్వో డా. పృధ్వీ చరణ్, గాంధీనగర్ రైతు బజార్ ఎస్టేట్ అధికారి వై.శివ, ఇతర మార్కెటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

- సమీక్షలో కమిషనర్ జే. వెంకటరావు




**కాకినాడ.పెన్ పవర్ జులై 12 :**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ,డయల్ యువర్ కమిషనర్ ద్వారా వచ్చే ప్రతి ఒక్క సమస్యకూ సత్వర పరిష్కారం అందించే దిశగా ఆయా విభాగాధిపతులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు సూచించారు.స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో గ్రీవెన్స్ ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారంపై అన్ని విభాగాల అధికారులతో కమిషనర్ శుక్రవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఇప్పటివరకు వచ్చిన ప్రజా ఫిర్యాదులు, చేసిన పరిష్కారం, అపరిష్కృతంగా ఉంటే అందుకు గల కారణాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సోమవారం వచ్చే ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై ప్రతి శుక్రవారం సమీక్షిస్తామన్నారు. ఈ విషయంలో అన్ని విభాగాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, సమస్యను పరిష్కరించిన తర్వాత ఫిర్యాదుదారునికి సమాచారం అందించి వారి అభిప్రాయాన్ని కూడా తెలుసుకోవాలని సూచించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక, డయల్ యువర్ కమిషనర్ ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. గ్రీవెన్స్ ద్వారా 23 సమస్యలు రాగా... 20 సమస్యలను పరిష్కరించామని మిగిలిన మూడు అంశాలు ఇంజనీరింగ్ విభాగం ద్వారా అంచనాలు రూపొందించి పరిష్కరించాల్సి ఉందన్నారు.సమావేశంలో కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, కార్యదర్శి ఎం ఏసుబాబు, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, డీసీపీ హరిదాస్, ఏసిపి నాగశాస్త్రులు, ఈఈ మాధవి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఏవో శిరీష్,ఆయా విభాగాల సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

# సచివాలయ సేవలు మెరుగుపరచండి

- కార్పొరేషన్ కమిషనర్ జే. వెంకటరావు సూచన
- 50వ డివిజన్ సచివాలయం తనిఖీ



**కాకినాడ.పెన్ పవర్ జులై 12 :** సచివాలయ ఉద్యోగులు మరింత బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు కోరారు. శుక్రవారం అయన 50 %దీ% సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, రికార్డులను పరిశీలించారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని సూచించారు.

# బాధిత కుటుంబాలకు రు. 65 వేలు సాయం: మంత్రి నిమ్మల

- పార్టీ సభ్యుల నుంచి సేకరించిన విరాళాల మొత్తం
- గంజాయి బ్యాచ్ పై ఒక పాదం మోపాలని పోలీసులకు ఆదేశం




**పోడూరు, పెన్ పవర్, జులై 12:** యలమంచిలి మండలం కాజ పడమరలో ఇటీవల పాకలు, గడ్డివాములు అగ్నికి ఆహుతి కాగా పశువులు కాలిపోయిన మూడు కుటుంబాలకు పార్టీ కుటుంబ సభ్యులు సేకరించిన రు.65 వేలు సహాయాన్ని శుక్రవారం రాష్ట్ర జన వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బాధితు కుటుంబాలకు అందజేశారు. గుబ్బల కృపారావు, కదలి వేణు, కట్టా వెంకటేశ్వరరావు లను పలకరించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజకీయాలు అంటే ప్రజలకు సేవ చేయడమేనని సర్గీయ నందమూరి తారక రామారావు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మమ్ములను ప్రజా ప్రతినిధులుగా తీర్చి దిద్దారన్నారు. అపద,కష్టంలో ఉన్నప్పుడు ఆదుకోవడంలో టిడిపి పార్టీ ముందు ఉంటుందని గతనెలలో పాకలు, గడ్డివాములు అగ్నికి ఆహుతి అవ్వగా, పశువులు 90 శాతం కాలిపోయాయని మూడు కుటుంబాలకు త్రీవనష్టం జరిగిందని, వారు అంతా నిరు పేద కుటుంబాలని వారికి పార్టీ కుటుంబ సభ్యులు అంతా కలిసి తలో రెండు, మూడు వేలు వేసుకుని ఈ రోజు ఆ కుటుంబాలకు కొంత సాయాన్ని, భరోసా అందించామని అన్నారు. ఈ నష్టం ఇన్స్యూరెన్స్ పథకంకు వర్తించిన కారణంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఒక మంచి కార్యక్రమానికి స్వీకారం చుట్టారని మంచి శుభ పరిణామం అన్నారు. గంజాయి బ్యాచ్ ని ఉక్కు పాదం మోపాలని, వారి ఆగడాలను అడ్డుకట్ట వెయ్యాలని పోలీసు అధికారులకు మంత్రి రామానాయుడు ఆదేశించారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి-యుటిఎఫ్ డిమాండ్



**గంగవరం ,పెన్ పవర్, జూలై 12:**మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల జీతభత్యాల బిల్లుల సమస్య పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కే కృష్ణ, యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు రాంబాబు, వెంకటేశ్వర్లు నాయకులు కారం బుజ్జి దొర, రామకృష్ణారెడ్డి తదితరులు మండల విద్యాశాఖ అధికారి 2 టి మల్లేశ్వరరావు ను కోరారు . శుక్రవారం యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కృష్ణ ఆధ్వర్యంలో మండల నాయకులు ఎంఈఓ 2 మల్లేశ్వరరావును కలసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
మండలంలోని అన్ని యాజమాన్యాలకు సంబంధించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల జీతభత్యముల బిల్లులు , ఇతర సర్వీస్ బిల్లులు చేయుటలో పలు అభ్యంతరాలు ఇబ్బందులు ఉన్నందున ఇకనుండి జూలై 2024 సంబంధించిన అన్ని బిల్లులు సంబంధిత విద్యాశాఖ కార్యాలయము ద్వారా బిల్లులు చేయించాలని కోరారు.
తమ కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయ జీతపు బిల్లులు,ఇతర బిల్లులు చేసేందుకు ఉత్సాహంగానే ఉన్నారని, యూటీఎఫ్ పక్షాన బిల్లులు చేసేందుకు ఉపాధ్యాయులు సంసిద్ధంగా లేరని కావున ఉపాధ్యాయ బిల్లుల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ నాయకులు ఎంఈఓ ను కోరారు.
అలాగే పలు ఉపాధ్యాయ సమస్యలను దృష్టికి తీసుకువెళ్లారు. ఎంఈఓ ను కలిసిన వారిలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

# రైతాంగాన్ని విస్మరించిన జగన్ - మంత్రి నిమ్మల



**పోడూరు,పెన్ పవర్, జులై-12:** గుర్రపు డెక్క, తూడు నిర్మూలన పనులు ప్రారంభం. రాష్ట్రంలో 960 పనులకుగాను 90 కోట్లు ఖర్చు ఐదేళ్ల పాలనలో రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిన జగన్ ను రైతులు శాశ్వతంగా మర్చిపోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. యలమంచిలి మండలం కొంతేరులో శుక్రవారం పాలకొల్లు ఆవ డ్రైన్ లో గుర్రపు డెక్క, తూడు తొలగింపునకు డ్రోన్ ద్వారా రసాయనం చల్లే పనులను ఆయన ప్రారంభించారు. డ్రోన్ లో రసాయనాలను ఆయనే స్వయంగా వేసి గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రైతులకు మేలు జరిగేలా మురుగు డ్రెయిన్లలో గుర్రపు డెక్క, తూడు నిర్మూలనకు ప్రత్యేక నిధులు మంజూరు చేశారన్నారు.
రాష్ట్రంలో 960 పనులకు 90 కోట్లుకు పైగా ఖర్చు పెడుతున్నామని చెప్పారు.
జగన్ ఐదేళ్లలో పంట కాలువలు, మురుగు డ్రెయిన్ లను నిర్లక్ష్యం చేసి వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. .రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం లాభసాటి వ్యవసాయం, రైతు సంక్షేమాలకు కృషి చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే పంట కాలవలు మురుగు డ్రెయిన్ల ప్రక్షాళన పనులు పై దృష్టి సారించామన్నారు. ఏప్రిల్ నెలలో గుర్రపు డెక్క తూడు నిర్మూలనకు టెండర్లు పిలిచి మే నెలలో పనులు జరగాల్సి ఉన్న గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఇప్పుడు చేయాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ ఈ ఈ ఎం వి వి కిషోర్, డి ఈ వి వినోద్ చంద్, ఏఈ పి ఉదయ శంకర్,ఏఎంసీ మాజీ చైర్మన్ ఉనమట్ల కబర్ధి, నాయకులు మాత రత్నం రాజు,, జిల్లెల్ల రత్నం రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, ఆరిమిల్లి చిన్ని , కదలి గోపి, పీతల శ్రీనివాస్ రుద్రరాజు సత్యనారాయణ రాజు, తాళ్లూరి సత్య శ్రీనివాస్, చిట్టూరి సీతారామాంజనేయులు, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, బొప్పన హరికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై కఠిన చర్యలు
# కమిషనర్ వెంకటరావు హెచ్చరిక



**కాకినాడ.పెన్ పవర్ జులై 12 :**కార్పొరేషన్ స్థలాలను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు హెచ్చరించారు. స్థానిక జయేంద్ర నగర్ ప్రాంతంలో కార్పొరేషన్ స్థలాన్ని ఆక్రమించి చేసిన నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బంది శుక్రవారం తొలగించారు. ఈ కార్యక్రమాన్ని కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంక్రోచ్మెంట్ చట్టం ప్రకారం కార్పొరేషన్ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేయడం నేరమన్నారు. అటువంటి వ్యక్తులు స్వచ్ఛందంగా నిర్మాణాలు తొలగించాలని ఆదేశించారు. లేని పక్షంలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే ఆక్రమణలు తొలగించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్పొరేషన్ తరపున ఆక్రమణలను తొలగించే క్రమంలో జరిగే నష్టాలకు యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలోనే మున్సిపల్ స్థలాల్లోని ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.
ఖాళీ స్థల యజమానులకు నోటీసులు:
కొన్ని ఖాళీ స్థలాల్లో చెత్త, నిలువనీరు,పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయాయని, వాటిని తక్షణమే తొలగించాల్సిందిగా ఆయా స్థల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు తెలిపారు. స్థలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం వల్ల దోమల వృద్ధి చెంది ప్రజారోగ్యానికి భంగకరంగా మారి , అనేక సీజనల్ వ్యాధులకు కారణమవుతున్నాయన్నారు.ఈ విషయంలో స్థల యజమానులు స్పందించకపోతే జరిమానాలు విధించడంతోపాటు ఆయ స్థలాల్లోని చెత్తను నగరపాలక సంస్థ తరపున తొలగించి అందుకు అయ్యే ఖర్చును వారి నుంచే వసూలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో జరుగుతున్న పూడికతీత పనులను కూడా కమిషనర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్విచరణ్ శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ లాజర్, ఆయా సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

# బండి ఆత్మకూరు డ్రైనేజీ వ్యవస్థ,త్రాగునీటి సమస్యలను తీర్చమని ప్రజల విన్నపం

**బండి ఆత్మకూరు, పెన్ పవర్, జూలై 12:**శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం లో కోటి రూపాయలతో నూతన డ్రైనేజీ నిర్మించినారు. అనతికాలంలోనే చేసిన పనులు వికటించి పోతున్నాయి. చేసిన పనులలో నాణ్యత లోపాలు ఉన్నాయి. కాబట్టి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ దాదాపు 20 మీటర్ల పొడవు డ్యామేజ్ అయ్యి ఒకవైపు కృంగి కాలువలోకి ఒరిగి పడింది. పంచాయతీ కార్యాలయమునకు కూత వేటు దూరంలో డ్రైనేజీ కాలువ ప్రవాహం సరిగా లేకున్నందుకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు తాగునీటి సమస్య, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న మంచినీటి సరఫరా నిలిచి ఇప్పటికి పది రోజులు అయినది. బాధిత ప్రజలు తాగునీటి కష్టాలతో ఇబ్బంది పడుతున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ విషయంలో పర్యవేక్షించి మంచినీటి సమస్యను కూడా పరిష్కరించాలని ప్రజలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com